సాక్షి శ్రీకాకుళం
ఆదివారం । 12 । మార్చి । 2023



అత్తను హత్య చేసిన అల్లుడు

అత్తను అల్లుడు హత్య చేశాడు. విశాఖలోని ఆరిలోవలో ఘటన జరిగింది.

-8లో



జీడి తోటలు దగ్ధం

కవిటి: మండలంలోని కె.కొత్తూరు సమీపంలోని పాలబంద చెరువు మైదానంలో శనివారం రాత్రి నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. పెద్దసంఖ్యలో జీడిచెట్లు, మామిడిచెట్లు దెబ్బతిన్నాయి.

15న శ్రీముఖలింగేశ్వరుని హుండీ ఆదాయం లెక్కింపు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగేశ్వరుని శివరాత్రి ఉత్సవాలు అనంతరం హుండీని ఈ నెల 15 ఉదయం లెక్కించనున్నామని ఆలయ ఈఓ పి.ప్రభాకరరావు శనివారం తెలిపారు. హుండీ ధర్మకర్త మండలి, గ్రామ పెద్ద సమక్షంలో లెక్కించనున్నామన్నారు. భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొనాలని ఆయన కోరారు.

న్యూస్‌రీల్

రేపటి స్పందన రద్దు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో ఈ నెల 13న జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల, స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రోజు జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఓటర్లకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం తన చాంబర్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను వివరించారు. అనంతరం వారి సందేహాలు నివృత్తి చేశారు.

ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు రామకృష్ణ


రామకృష్ణ

నరసన్నపేట: స్థానిక వీర హనుమాన్ వ్యాయామ శాలలో వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ పొందుతున్న రావాడ లచ్చయ్యపేటకు చెందిన కింజరాపు రామకృష్ణ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. పంజాబ్ రాష్ట్రం చండీగఢ్‌లో ఈ నెల 15 నుంచి 18 వరకూ జరిగే ఈ పోటీల్లో ఏయూ తరఫున 61 కేజీల విభాగంలో రామకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తాడని కోచ్ అప్పలరామయ్య శనివారం తెలిపారు. కాగా రామకృష్ణ విశాఖ బుల్లయ్య కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు.

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసరావు

పొందూరు: పొందూరు రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం రైలు కింద పడి ఎచ్చెర్ల మండలం చిలకపాలెం గ్రామానికి చెందిన లింగాల నాగేంద్ర కుమార్(23) ఆత్మహత్య చేసుకున్నాడు. రైలుపట్టాలపై రైల్వే సిబ్బంది మృతదేహాన్ని చూసి సమాచారం ఇచ్చారని జీఆర్పీ ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆత్మహత్యకు పాల్పడేందుకు కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. యువకుడి తండ్రి లింగాల కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచ నామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

వ్యాక్సిన్ వికటించి 15 గొర్రెలు మృత్యువాత

సంతబొమ్మాళి: మండలంలోని పాలతలగాంలో గొర్రెలకు వేసిన వ్యాక్సిన్ వికటించడంతో కర్రి అప్పన్నకు చెందిన 15 గొర్రెలు మృతిచెందగా మరో 35 గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయి. నాలుగు రోజుల క్రితం గ్రామ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్.. గొర్రెల పొక్కుల వ్యాధి నివారణకు షిప్‌ఫాక్స్ వ్యాక్సిన్ ఇచ్చారు. పోలాకి మండలం వనవిష్ణుపురం గ్రామానికి చెందిన వ్యక్తితో గొర్రెలకు ఆ వ్యాక్సిన్ వేయించారు. తర్వాత రోజు నుంచే అస్వస్థతకు గురై 15 గొర్రెలు మృతిచెందాయని, మరో 35 తీవ్ర అస్వస్థతతో ఉన్నాయని అప్పన్న వాపోయారు. గొర్రెల పెంపకమే జీవనాధారమని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. ఈ విషయమై మండల పశువైద్యాధికారి అప్పలసూరి వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్నామని, షీఫ్‌ఫాక్స్ వ్యాక్సిన్ పంపిణీ, గొర్రెలు మృత్యువాత చెందడంపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

ప్రచారం.. పరిసమాప్తం




శ్రీకాకుళంలో మూసివేసిన వైన్‌షాపు

- పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు రేపే పోలింగ్
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్:

శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వం శనివారం సాయంత్రం 4 గంటలతో ముగిసింది. మందు షాపులు కూడా బంద్ అయ్యాయి. సోమవారం పోలింగ్ జరగనుంది. దీని కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. గడిచిన పది రోజులుగా 'పెద్దల' ఎన్నికలకు సంబంధించి ప్రచారాలు జోరుగా సాగాయి. ప్రత్యక్ష, పరోక్ష పద్ధతుల్లో ఓట్లు అడగడం ఈ సారి కనిపించింది. ఫోన్, వాట్సాప్, కరపత్రాలు, నేరుగా ఓటర్లను కలిసి 'ప్రాధాన్యత' ఇవ్వాలని కోరడం జరిగింది. ఓటర్లు సోమవారం తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేయనున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో ప్రచారాలు కూడా ఎక్కువగానే జరిగాయి.

- ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల పోటీలో మూడు జిల్లాలు అంటే పాతజిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం నుంచి 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.
- వీరిలో ప్రధానంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సీతంరాజు సుధాకర్, భారతీయ జనతా పార్టీ తరఫున పీవీఎన్ మాధవ్, టీడీపీ తరఫున వేపాడ చిరంజీవులు, పీడీఎస్ అభ్యర్థిగా కోరెడ్ల రమాప్రభ, మన జిల్లాకు సంబంధించి స్వతంత్ర్య అభ్యర్థిగా దుప్పల రవీంద్రబాబు తదితరులు పోటీ చేస్తున్నారు.
- మూడు జిల్లాలకు సంబంధించిన ఎన్నికల అధికారిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఉండగా, మన జిల్లాకు ఏఆర్‌ఓగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి వ్యవహరిస్తున్నారు.
- ఈ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం డివిజన్‌లో 33, టెక్కలి డివిజన్‌లో 12, పలాస డివిజన్‌లో 14 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- జిల్లాలో 52,256 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో శ్రీకాకుళం డివిజన్‌లో 29,631, టెక్కలి డివిజన్‌లో 11,103, పలాస డివిజన్‌లో 11,522 మంది ఓటర్లు ఉన్నారు.
- ఈ ఓటింగ్‌కి సంబంధించి బ్యాలెట్ పేపర్లు జిల్లాకు చేరాయి.


శ్రీకాకుళం పాలిటెక్నిక్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్


టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి

- పోలింగ్ 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది.
- బ్యాలెట్లు, సిబ్బంది, ఇతర ఏర్పాట్లను అన్ని అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు.
- ఈ ఎన్నికలు పూర్తయినంత వరకు డ్రైడే గా ప్రకటించారు. ఆది, సోమవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఆదేశించారు.

నిబంధనలివే..



శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటింగ్‌లో కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లేదంటే ఓటు చెల్లక పోయే ప్రమాదం ఉంది. ఓటు వేసే ముందు కొన్ని సూచనలు పాటించాలి.

- ఎన్నికల కమిషన్ సూచించిన 11 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి కచ్చితంగా తీసుకెళ్లాలి.
- పోలింగ్ బూత్‌లో అక్కడ సిబ్బంది ఇచ్చిన పెన్నును మాత్రమే వాడాలి.
- బ్యాలెట్ పేపరుపై గుర్తులు ఉండవు. పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు ఉంటాయి.
- మనం ఎంచుకున్న ప్రాధాన్యతను బట్టి అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉన్న గడిలో నంబర్ (ఉదాహరణకు 1,2,3,4) వేయాలి.
- తెలుగు అంకెలు, రోమన్ అంకెలు వేస్తే ఓటు చెల్లదు.
- ఓటుపై సంతకాలు చేయడం, నిరసనలు తెలియజేయడం చేయకూడదు.
- ప్రాధాన్యత ఇచ్చేటప్పుడు ముందు సంఖ్య వేయకుండా తర్వాతి సంఖ్య వేస్తే కుదరదు. అంటే 1వ ప్రాధాన్యత ఇవ్వకుండా 2,3 ఇస్తే చెల్లదు.
- రెండు పేర్లకు మధ్యలో నంబర్ వేసినా చెల్లదు.
- ఒకే అంకె ఇద్దరికి వేయడం కుదరదు.
- బ్యాలెట్ పేపర్లో ఎవరికీ అంకె వేయకపోయినా ఓటు చెల్లదు.

ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: కలెక్టర్

టెక్కలి: ఈ నెల 13న జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. ఆయన శనివారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో మొత్తం ఓట్లు, ఏర్పాట్లు తదితర విషయాలను సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి నుంచి తెలుసుకున్నారు. అలాగే పోలింగ్‌కు అవసరమైన సామగ్రి వివరాలు తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి ఆరంభం కానున్న పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటింగ్ వచ్చే వారికి తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

'స్థానిక' పోలింగ్‌కు సర్వం సిద్ధం

శ్రీకాకుళం పాతబస్టాండ్:

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 13న జరగనుందని, దీనికి ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని జేసీ ఎం.నవీన్ తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. 13న పోలింగ్, 16న కౌంటింగ్ ఉంటుందని చెప్పారు. ఈ ఎన్నికలకు 776 మంది మాత్రమే ఓటర్లు ఉన్నందున ఒకే రోజు కౌంటింగ్ పూర్తయిపోతుందని చెప్పారు. శ్రీకాకుళం ఆర్డీఓ ఆఫీస్, పాలకొండ ఆర్డీఓ కార్యాలయం, టెక్కలి ఆర్డీఓ ఆఫీస్, పలాస తహసీల్దార్ ఆఫీ స్ మీటింగ్ హాల్‌లో పోలింగ్ జరుగుతుందని వివరించారు. శ్రీకాకుళం డివిజన్‌లో 249 ఓట్లు, పాలకొండలో 153, టెక్కలిలో 162, పలాసలో 212 ఓట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి 1,000 బ్యాలెట్ పేపర్లు వచ్చాయని, అందులో 81 బ్యాలెట్ పేపర్లు రద్దు కాగా, మిగిలిన వాటిని అన్ని పోలింగ్ కేంద్రాలకు సమానంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు అవసరాలను బట్టి వాటిని జోనల్ అధికారులు అందిస్తారని వివరించారు. ప్రతి కేంద్రంలో వెబ్ కెమెరాలు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్‌కు గంట ముందు కూడా పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించామని అన్నారు. అయితే నియమించిన ఏజెంట్లు సంబంధిత నియోజక వర్గ పరిధికి చెందిన వారై ఉండాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులను నియమించే అవకాశం లేదని జేసీ స్పష్టం చేశారు. శ్రీకాకుళం, టెక్కలి, పలాస నియోజక వర్గ పరిధిలోని వారు వారి నియోజక వర్గాల్లోనే ఓటు హక్కును వినియోగించుకుంటారని, జిల్లాల పునర్విభజన అనంతరం పార్వతీపురం మన్యం జిల్లాలో కలిసిన నాలుగు మండలాలతో పాటు విజయనగరం జిల్లాలో కలిసిన నాలుగు మండలాల పరిధిలోని వారు మాత్రం పాలకొండలో తమ ఓటును వినియోగించుకోవాలని జేసీ సూచించారు. ఓటరు స్లిప్పులు మంజూరు చేశామని, 11 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకుని రావాలని సూచించారు. దివ్యాంగులు వేరే వారి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవాలన్నారు.


కౌంటింగ్‌పై శిక్షణ ఇస్తున్న దృశ్యం

'కౌంటింగ్‌కు సిద్ధం కండి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపునకు సిద్ధం కావాలని జేసీ ఎం.నవీన్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం కౌంటింగ్ పర్సనల్స్‌కు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న పాలిటెక్నిక్ కాలేజీలో కౌంటింగ్ ఉంటుందని చెప్పారు. దీనికి నియమితులైన వారు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నియమనిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించా రు. మాస్టర్ ట్రైనీ సుధాసాగర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి కేటాయించిన కౌంటింగ్ పర్సనల్స్ కౌంటింగ్ మాన్యువల్‌లోని ప్రతి అంశంపై అవగాహన అవసరమని తెలుపుతూ సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ తరగతుల అనంతరం ప్రాక్టికల్‌గా డమ్మీ కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించారు.


ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని సన్నివేశాన్ని ప్రదర్శిస్తున్న ముచ్చింద్ర పాఠశాల విద్యార్థులు

బడిలో 'ఆర్‌ఆర్‌ఆర్'

ఇచ్ఛాపురం రూరల్: ఆస్కార్ అవార్డుల రేసులో తెలుగు చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ ఉన్న సందర్భంగా చిత్ర బృందాన్ని అభినందిస్తూ ముచ్చింద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆ చిత్రంలోని సన్నివేశాలను ప్రదర్శించారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాస్‌చంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కాస్ట్యూమ్స్ ధరించి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో అడవి సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ కురమాన అప్పారావు విద్యార్థులు, ఉపాధ్యాయులను ఎంతగానో మెచ్చుకున్నారు.

టీడీపీ సర్పంచ్, కుమారుడిపై కేసుల నమోదు


విచారణ చేస్తున్న డీఎస్పీ శివరామిరెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మశాఖపురం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు రాకపోకలు సాగించే రహదారిని అడ్డుకున్న స్థానిక సర్పంచ్ ఆశి తులసమ్మ, టీడీపీ నాయకుడు ఆశి మాధవరెడ్డితో పాటు మరో పదిమందిపై కేసులు నమోదు చేసినట్లు శనివారం ఇచ్ఛాపురం రూరల్ ఎస్‌ఐ కె.రామకృష్ణ తెలిపారు. శివాలయం వద్ద నవగ్రహాల నిర్మాణం పేరుతో వాస్తు దోషం ఉందంటూ ఆశి మాధవ రెడ్డితో పాటు టీడీపీ నాయకులు కుల వివక్ష చూపుతూ దళిత కాలనీలోని ఇళ్ల ముందు నుంచి ప్రహరీ నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. అడ్డుకున్న దళిత కుటుంబాలపై దూషణకు దిగడంతో ఇటీవల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఒక వైపు పోలీసుల విచారణ సాగుతుండగానే టీడీపీ నాయకుడు ప్రహరీ నిర్మించారు. విషయం తెలుసుకున్న కేఎన్‌పీఎస్ రాష్ట్ర నాయకులు మిస్క కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా దళిత సంఘాలు గ్రామానికి చేరుకొని దళితులకు జరిగిన అన్యాయాన్ని జాయింట్ కలెక్టర్ నవీన్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం కాశీబుగ్గ డీఎస్పీ ఎం.శివరామిరెడ్డి రంగ ప్రవేశం చేసి పరిస్థితిని సమీక్షించారు. కుల దూషణ, దాడిపై టీడీపీ సర్పంచ్ ఆశి తులసమ్మ, ఆమె కుమారుడు, మండల టీడీపీ నాయకుడు ఆశి మాధవరెడ్డితో పాటు మరో పది మందిపై కేసు నమోదు చేశారు. తహసీల్దార్ సదాశివుని గురుప్రసాద్, సీఐ ఆర్.ఈశ్వరచంద్ర ప్రసాద్, ఎస్‌ఐ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

విహారం.. విషాదం

- సముద్రంలో గల్లంతై బీ ఫార్మసీ విద్యార్థి మృతి
- రాళ్లపేట బీచ్‌లో ప్రమాదం


దుర్గాసతీష్ (ఫైల్)

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థుల విహారం విషాదంగా మారింది. ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాలలో బీ ఫార్మసీ రెండో ఏడాది చదువుతున్న 12 మంది విద్యార్థులు శనివారం మధ్యాహ్నం డి.మత్స్యలేశం పంచాయతీ రాళ్ల పేట బీచ్‌కు సరదాగా వెళ్లారు. వీరిలో ఇద్దరు ఒడ్డున కూర్చోగా..పది మంది స్నానాల కోసం సముద్రంలోకి దిగారు. అంతలో వారిలో ఇద్దరు లోపలకు కొట్టుకుపోయారు. ఒడ్డున ఉన్న కొందరు మత్స్యకారులు దీన్ని గమనించి వెంటనే సముద్రంలోకి దిగి ఆకుల గణేష్ అనే విద్యార్థిని బయటకు తీశారు. ప్రాథమిక చికిత్స నిర్వహించి 108 సాయంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అతనిది విజయనగరం పట్టణం. అయితే గల్లంతైన మరో విద్యార్థి నిడదవోలు దుర్గాసతీష్ చౌదరి(21)ని రక్షించడం వారి వల్ల కాలేదు. ఎంత వెతికినా లాభం లేకపోవడంతో మోటారు బోట్లు, వలలు తీసుకువచ్చి గాలించారు. 30 నిమిషాల తర్వాత సతీష్ మృతదేహం వలకు చిక్కింది. ఒడ్డుకు తీసుకు వచ్చేసరికే ప్రాణాలు లేవని గుర్తించారు. అయినా 108కు సమాచారం ఇచ్చారు. వాహన సిబ్బంది సైతం చూసి ప్రాణాలు లేవని చెప్పారు. మృతుడు పార్వతీపురానికి చెందిన వాడు. విద్యార్థులంతా కాలేజీ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. రెండో శనివారం సెలవు దినం కావడంతో సరదాగా గడుపుదామని వచ్చి ఇలా విషాదంలో చిక్కుకున్నారు.

సతీష్ మృతి చెందిన విషయాన్ని స్నేహితులు అతని తల్లిదండ్రులకు చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎచ్చెర్ల ఎస్‌ఐ వి.సత్యనారాయణ మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు.


స్థానికులు, విద్యార్థులతో మాట్లాడుతున్న పోలీసులు

వైఎస్సార్ సీపీ పాలన చరిత్రాత్మకం


సింగుపురం మోహన్‌రావు

టెక్కలి రూరల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భవించి 12 ఏళ్లు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్రాత్మకంగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి సింగుపురం మోహన్‌రావు అన్నారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని చెప్పారు.

ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, నెం.యం.210., శ్రీకాకుళం

DCCB SRIKAKULAM

ఆర్‌సి నెం:2 / ప్రెమిసెస్/ 2022-23 తే. 10.03.2023 ది

టెండర్ నోటీసు

ఈ దిగువ తెలుపబడిన పనులు నిర్మాణమునకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, శ్రీకాకుళం వారు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి బిడ్లు కోరుచున్నారు.

వ. నెం.	పని పేరు	శ్రీకాకుళం పాత భవనము రిపేరు వర్క్సు (ఫాల్స్ సీలింగ్, ఎలక్ట్రికల్ వర్క్సు, వాటర్ సప్లయ్ మరియు శానిటేషన్ వర్క్సు)	పొందూరు బ్రాంచి నూతన భవనమునకు కౌంటర్ క్యాబిన్స్ మరియు పార్టీషన్ వర్క్సు, ఫాల్స్ సీలింగ్ మరియు ఇతరములు
1	అంచనా విలువ	రూ. 10,50,000/-	రూ. 9,25,000/-
2	ఈయండి	రూ. 10,500/-	రూ. 9250/- (1% ఎస్టిమేటెడ్ విలువ)
3	కాంట్రాక్టు వ్యవధి	3 మాసములు	2 మాసములు
4	కాంట్రాక్టు అర్హత	4వ తరగతి కాంట్రాక్టర్ మరియు పైబడి	4వ తరగతి కాంట్రాక్టర్ మరియు పైబడి

పై పనులకు సంబంధించి:

5	షెడ్యూల్ అమ్మకము ప్రారంభ తేదీ	15/03/2023 (ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బ్యాంకు పనివేళలో
6	షెడ్యూల్ అమ్మకము ముగింపు తేదీ	21/03/2023 (మధ్యాహ్నం 12.00 గంటలకు)
7	షెడ్యూల్ స్వీకరించు ఆఖరు తేదీ	21/03/2023 (సాయంత్రం 6.00 గంటల వరకు)
8	సాంకేతిక మరియు ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది	23/03/2023 (ఉదయం 11.00 గంటలకు)

పైన తెలుపబడిన పనుల యొక్క టెండర్ డాక్యుమెంట్లకు, నిబంధనలు మరియు ఇతర వివరములను పొందుటకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి, డిసిసి బ్యాంకు, శ్రీకాకుళం వారి పేరు మీద రూ. 1000/- లు+ 18% జిఎస్‌టి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచీలలో గాని లేదా ఏదైనా షెడ్యూల్ బ్యాంకులో గాని డిడి తీసి బ్యాంకు కేంద్ర కార్యాలయము, దండివీధి, శ్రీకాకుళం నందు అందజేయవలెను.

తదుపరి సమాచారమునకు మరియు సందేహములకు శ్రీ సిహెచ్ బసవలింగం, డిజియం, సెల్: 9160018937 మరియు మేనేజర్, ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ : 9160018915 వారిని సంప్రదించవలెను. వివరములు బ్యాంకు వెబ్‌సైట్ www.dccb-srikakulam.org నందు కలవు.

ముఖ్య గమనిక: బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి వారికి టెండరు భాగముల వారీగా విడదీయుటకు, వాయిదా వేయుటకు లేదా ఏ ఇతర కారణములు చూపించకుండా తిరస్కరించుటకు లేదా రద్దు చేయుటకు అధికారము కలదు.

శ్రీకాకుళం
తే. 10.03.2023 ది

సం/- డి.వరప్రసాదు
ముఖ్యకార్యనిర్వాహణాధికారి, డిసిసి బ్యాంకు, శ్రీకాకుళం

సుధాకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

రణస్థలం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. శనివారం రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్లు అధిక శాతం పోలింగ్ బూత్‌లకు వచ్చి ఓటు వేసేలా చొరవ తీసుకోవాలన్నారు. బూత్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఓటు కీలకమేనని గుర్తించాలన్నారు. వలస ఓటర్లు కూడా వచ్చి ఓటు వేసేలా చూడాలన్నారు. సీఎం జగనన్న వచ్చిన తర్వాత ఏ స్థాయిలో సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాయో, ఇటీవల గ్లోబల్ సమ్మిట్ విజయవంతం జరగడంతో రాబోయే రోజుల్లో మన రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి చెందుతుందో పట్టభద్రులకు వివరించాలని సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావుకు ఓటు వేసే ప్రక్రియపై ఎంపీటీసీలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడుబాబు, రాష్ట్ర ఫైనాన్స్ మహిళ కార్పొరేషన్ చైర్మన్ బల్లాడ హేమ మాలినిరెడ్డి, నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, జే.సీ.ఎస్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ రాజధానికి మద్దతు పలకండి


ధర్మాన కృష్ణదాస్

పోలాకి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నంలో పరిపాలనా రాజధానిగా చేయాలనే ఆలోచనకు మన ప్రాంతంలో ప్రతిఒక్కరూ మద్దతు పలకాలని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ద్వారా విశాఖ రాజధాని ఆకాంక్షను తెలియపరిచే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ అభ్యర్థి నర్తు రామారావు విజయంలో పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని కోరారు.

సీఎం దృష్టికి ఉపాధ్యాయుల సమస్య


స్పీకర్ తమ్మినేని సీతారాంకు వినతిపత్రం అందిస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

ఆమదాలవలస: రెగ్యులర్ ప్రాతిపదికన పదోన్నతి పోస్టులో వేతన స్థిరీకరణ చేసేలా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నివేదించిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని శాసన సభాపతి తమ్మినేని సీతారాం హామీ ఇచ్చారు. ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం ఎస్టీయూ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రాథమిక తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అనుకున్నా హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడంతో ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మండలి ఎన్నికల్లో అధికార పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకరరావు, జిల్లా నాయకులు ఎస్.వి.రమణమూర్తి, బగాన రమణమూర్తి, కృష్ణారావు జి.భాస్కర్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919, 270944

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.28.03.2023 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1) కాశీబుగ్గ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08945-241012

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శివ్ శంకర్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్ శ్రీ మల్లా మనోజ్ కుమార్, తండ్రి. నాగరాజు, డి.నెం.15-3-103/ఏ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532222. 2) శ్రీమతి మల్లా ప్రవల్లిక, భర్త. శ్రీ మల్లా మనోజ్ కుమార్, డి.నెం.15-3-103/ఏ, యల్లమ్మ వీధి, పలాస, శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532222.

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.2,55,09,829.03 పై (అక్షరాల రెండు కోట్ల యాభై ఐదు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయల మూడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తుల వివరములు : 1) ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, పలాస మున్సిపాలిటీ & మండలం, ఉదయపురం గ్రామం & పంచాయితీ వద్ద గల డి.నెం.18-2-345 దగ్గర, సర్వే నెం.293/5,6,7 లోని 839.16 చ॥గ॥లు లేదా 704.89 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం శ్రీ ఎమ్. మనోజ్ కుమార్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : కె. దేవేంద్ర రావు, శివ కాత్యాయని రావు యొక్క బహిరంగ స్థలం, దక్షిణం : డి. రజని యొక్క బహిరంగ స్థలం, పడమర : 20 అ॥ల రోడ్డు, ఉత్తరం : జి. జాన్ యొక్క బహిరంగ స్థలం.
2) ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, పలాస మున్సిపాలిటీ & మండలం, ఉదయపురం గ్రామం & పంచాయితీ వద్ద గల డి.నెం.18-2-345 దగ్గర, సర్వే నెం.293/5,6,7 లోని 617 1/2 చ॥గ॥లు లేదా 518.70 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం శ్రీ ఎమ్. మనోజ్ కుమార్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎస్. శివ కాత్యాయని రావు, ఎమ్. పాపారావు యొక్క బహిరంగ స్థలం, దక్షిణం : ఎమ్. మనోజ్ కుమార్ యొక్క బహిరంగ స్థలం, పడమర : 20 అ॥ల రోడ్డు, ఉత్తరం : శ్రీమతి ఎమ్. ప్రవల్లిక యొక్క బహిరంగ స్థలం.
3) ఆం.ప్ర, శ్రీకాకుళం జిల్లా, పలాస మున్సిపాలిటీ & మండలం, ఉదయపురం గ్రామం & పంచాయితీ వద్ద గల డి.నెం.18-2-345 దగ్గర, సర్వే నెం.293/5,6,7 లోని 665 చ॥గ॥లు లేదా 558.60 చ॥మీ॥లు విస్తీర్ణంలోని స్థలం శ్రీమతి ఎమ్. ప్రవల్లిక గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎస్. శివ కాత్యాయని రావు, ఎమ్. పాపారావు యొక్క బహిరంగ స్థలం, దక్షిణం : ఎమ్. మనోజ్ కుమార్ యొక్క బహిరంగ స్థలం, పడమర : 20 అ॥ల రోడ్డు, ఉత్తరం : శ్రీ బి. కృష్ణా రావు యొక్క బహిరంగ స్థలం.

రిజర్వు ధర : రూ.1,36,00,000/- ధరావత్తు : రూ.13,60,000/-

2) బారువ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-235040

ఋణగ్రహీతలు : 1) శ్రీ కోరికన వీరస్వామి, తండ్రి. లోకనాథం, ఇంటి నెం.4-143, శారదపురం కాలనీ వీధి, శారదపురం, శ్రీకాకుళం జిల్లా-532284. 2) శ్రీమతి కోరికన తులసమ్మ, భర్త. వీరస్వామి, ఇంటి నెం.4-143, శారదపురం కాలనీ వీధి, శారదపురం, శ్రీకాకుళం జిల్లా-532284.

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.16,54,377.64 పై (అక్షరాల పదహారు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల డెబ్బై ఏడు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, మాకన్నపురం పంచాయితీ, శారదపురం గ్రామం, పెద్ద వీధి దక్షిణం వైపున, సర్వే నెం.400/11 లోని డోర్ నెం.2-66 దగ్గర వద్ద గల 150 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని ప్లింత్ ఏరియా 737 చ॥అ॥లు విస్తీర్ణంతో గల గ్రౌండ్ ఫ్లోర్‌తో ఉన్న నివాసయోగ్యమైన భవనం మరియు భూమి. హద్దులు : ఉత్తరం : రాజమార్గం రోడ్డు, తూర్పు : బతకాల కులేమా బతకాల జగ్గయ్య ఇతరుల యొక్క ఖాళీ స్థలం, పడమర : దాసరి గంగయ్య యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : దాసరి గంగయ్య యొక్క ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.12,70,000/- ధరావత్తు : రూ.1,27,000/-

3) రాజాపురం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-236137

ఋణగ్రహీతలు : 1) శ్రీ వడ్డి రాజేష్, తండ్రి. వి. కామ రాజు, ఇంటి నెం.3-106, వడ్డిపుట్టుగ, కవిటి మండలం, కపసకుడి, శ్రీకాకుళం జిల్లా-532322. 2) శ్రీ వడ్డి కామ రాజు, ఇంటి నెం.3-106, వడ్డిపుట్టుగ, కవిటి మండలం, కపసకుడి, శ్రీకాకుళం జిల్లా-532322

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.9,85,631/- (అక్షరాల తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయి మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం సందలి కపసకుడి గ్రామము & పంచాయితీలో గల సర్వే నెం.109/3 వద్ద గల, డోర్ నెం.3-106, ముత్యాలపేట యొక్క మొత్తము 97.2 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాసయోగ్యమైన భూమి మరియు అందలి (జి+1) భవనము శ్రీ వడ్డి రాజేష్, తండ్రి.వడ్డి కామరాజు గారి పేరున ఉన్న ఆస్తి హద్దులు : తూర్పు : వడ్డి జగ్గా రావు యొక్క ఆర్.సి.సి. ఇల్లు, దక్షిణం : రోడ్డు, పడమర : బరల చిరంజీవి యొక్క ఆర్.సి.సి. ఇల్లు, ఉత్తరం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.12,30,000/- ధరావత్తు : రూ.1,23,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 28.03.2023, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 10.03.2023
స్థలం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919, 270944

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.12.04.2023 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1) బారువ బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-235040

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి కదంబాల దమయంతి, భర్త. కేశవ రావు, డి.నెం.డి.నెం.2-41, సి.హెచ్.గొల్లగండి బారువ, శ్రీకాకుళం జిల్లా-532263. 2) శ్రీ కదంబాల శ్రీనివాస రావు, తండ్రి. కె. నారాయణ రావు, డి. నెం. 1-136, కెబిఎస్ నివాస్, విఎమ్ వీధి, పి. గొల్లగండి, సోంపేట, శ్రీకాకుళం జిల్లా-532263

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.5,65,759.83 పై (అక్షరాల ఐదు లక్షల అరవై ఐదు వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తుల వివరములు : శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, హరిపురం గ్రామ పంచాయితీ, హరిపురం గ్రామం, సర్వే నెం.208/15/2 లోని 66.66 చ॥గ॥లు విస్తీర్ణం గల పునాది గోడలతో గల ఖాళీ స్థలం శ్రీమతి కదంబాల దమయంతి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : పసుపురెడ్డి జీవన రావు యొక్క ఖాళీ స్థలం, తూర్పు : రోడ్డు, పడమర : గొరకల పార్వతి యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : పసుపురెడ్డి జీవన రావు యొక్క ఖాళీ స్థలం.

రిజర్వు ధర : రూ.3,37,000/- ధరావత్తు : రూ.34,000/-

2) వెంకటాపురం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-270288

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ ఆక్వా వరల్డ్, ప్రొప్రయిటర్ : శ్రీ జి. వాసుదేవ రావు, తండ్రి. సత్యనారాయణ, డి.నెం.16-13-143, సీపన్నాయుడుపేట, శ్రీకాకుళం-532001. 2) శ్రీమతి గురుగుబెల్లి సోని, భర్త. జి. వాసుదేవ రావు, డి.నెం.16-13-143, సీపన్నాయుడుపేట, శ్రీకాకుళం-532001.

బకాయి మొత్తం : తేది.03.03.2023 నాటికి రూ.81,02,595.77 పై (అక్షరాల ఎనభై ఒక్క లక్షల రెండు వేల ఐదు వందల తొంభై ఐదు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : శ్రీకాకుళం, సీపన్నాయుడుపేట, ఫజుల్‌బేగ్‌పేట, ప్లాట్ నెం.138, సర్వే నెం.66-41, డి.నెం.16-11-163 వద్ద గల 479.16 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు నివాసయోగ్యమైన భవనం. హద్దులు : తూర్పు : గురుగుబెల్లి కృష్ణ మూర్తి యొక్క జిరాయితీ మెట్ట భూమి, పడమర : చిన్నవాడు యొక్క జిరాయితీ మెట్ట భూమి, ఉత్తరం : సీపాన రామున్న, అప్పలసూరి మరియు ఇతరుల యొక్క జిరాయితీ మెట్ట భూమి, దక్షిణం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.1,00,00,000/- ధరావత్తు : రూ.10,00,000/-

3) రాజాపురం బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-236137

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి బడబాల శకుంతల, భర్త. వి. ప్రకాష్, ఇ.నెం.3-10, పల్లిపుట్టుగ, ఉడయపురం, ఇచ్ఛాపురం మండలం, శ్రీకాకుళం, ఆం.ప్ర-532312. 2) శ్రీ బడబాల ప్రకాష్, [illegible]

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.7,20,786/- (అక్షరాల ఏడు లక్షల ఇరవై వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.14,22,000/- ధరావత్తు : రూ.1,45,000/-

4) [illegible] బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08947-237004

ఋణగ్రహీతలు : [illegible]

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.14,30,681.43 పై [illegible] తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.12,20,000/- ధరావత్తు : రూ.1,22,000/-

5) కొత్తూరు బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08946-248068

ఋణగ్రహీతలు : [illegible]

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.7,66,251.47 పై [illegible] తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.10,00,000/- ధరావత్తు : రూ.1,00,000/-

6) [illegible] బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-225855

ఋణగ్రహీతలు : [illegible]

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.16,99,480.34 పై [illegible] తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.12,14,000/- ధరావత్తు : రూ.1,22,000/-

7) ఎచ్చెర్ల బ్రాంచి, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08942-281946

ఋణగ్రహీతలు : [illegible]

బకాయి మొత్తం : తేది.28.02.2023 నాటికి రూ.14,90,691.30 పై [illegible] తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.12,14,000/- ధరావత్తు : రూ.1,22,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 12.04.2023, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 10.03.2023
స్థలం : శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

అత్తను హత్య చేసిన అల్లుడు

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. అడిగిన డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో అత్తను అల్లుడు హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమంతవాక దరి విజయదుర్గా కాలనీలో కొండపై బాణాల రాము అలియాస్ కరెంట్ రాము భార్య లక్ష్మి, ఆరేళ్ల కుమారుడితో నివాసముంటున్నాడు. అతని భార్యకు అనారోగ్యం కావడంతో ఇటీవల నగరంలో ఓ ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగింది. తన కూతురును చూసుకోవడానికి శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం ఎలమంచిలి గ్రామానికి చెందిన గుణ నారాయణమ్మ(60) నాలుగు రోజుల క్రితం హనుమంతువాక వచ్చింది. ఆస్పత్రిలో ఉన్న తన కుమార్తెకు భోజనం వండి క్యారేజీ పంపిస్తుండేది. రాము కొన్నాళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం కోసం తన అత్త నారాయణమ్మను రోజూ డబ్బులు అడుగుతుండేవాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో రెండు రోజులుగా అత్తతో గొడవపడుతున్నాడు. శనివారం ఉదయం కూడా అతడు నారాయణమ్మతో గొడవ పడి అడిగిన డబ్బులు ఇవ్వనందుకు ఇంట్లో ఉన్న ఇనుప రాడుతో తలపై బలంగా కొట్టాడు. అధిక రక్తస్రావమై ఆమె కుప్పకూలింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ద్వారకా ఏసీపీ మూర్తి, ఆరిలోవ సీఐ సోమశేఖర్‌రావు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. నిందితుడు రామును అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా హత్యకు ఉపయోగించిన రాడ్డు మాత్రం పోలీసులకు లభించలేదు. పోలీసులు క్లూస్ టీమ్‌ను కూడా సంఘటన స్థలానికి రప్పించి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. సీఐ సోమశేఖరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24కి. 10గ్రా.)	56,150-00
బంగారం (22కి. 10గ్రా.)	51,800-00
వెండి (కిలో)	71,200-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹195	₹ 215